ఎలగందల్ టైమ్స్
సంపుటి: 02
సంచిక: 197
ప్రతి అక్షరం ప్రజల కోసం..
తెలుగు దినపత్రిక | కరీంనగర్ | బుధవారం 08 జనవరి 2025 | పేజీలు 6



## బాధిత కుటుంబాలకు పరామర్శ

తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్: తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల పలువురు మృతి చెందగా, మంగళవారం బాధిత కుటుంబసభ్యులను ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఉల్లెంగల ఏకానందం పరామర్శించారు. లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గొట్టిముక్కుల రాములు మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. మక్తపల్లిలో కందుకూరి సుశీల కుటుంబ సభ్యులతోపాటు పొలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల, గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆయా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఉల్లెంగల ఏకానందం మాట్లాడుతూ బాధలో ఉన్న వారిని పరామర్శిస్తే వారికి కొంత ధైర్యం వస్తదని, బాధిత కుటుంబాలకు తనకు తోచిన సాయం అందిస్తూ ముందుకెళ్తున్నానని పేర్కొన్నారు.



# ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థత

- కరీంనగర్ శర్మనగర్ జ్యోతిబా పూలేలో ఘటన
- ప్రభుత్వ హస్పిటల్ లో 31 మంది విద్యార్థులు
- అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థుల అస్వస్థత అంటూ
- విద్యార్థి యువజన సంఘాల ఆందోళన
- పోలీసులకు విద్యార్థి సంఘాల మధ్య తోపులాట
- పోలీసు పహరా మధ విద్యార్థులకు చికిత్స
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా
- ఢిల్లీ నుంచి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్
- ఫుడ్‌పాయిజన్ కాదంటున్న అధికారులు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ శర్మనగర్‌లోని మహత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ లో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. సోమవారం రాత్రి భోజనం చేసిన వెంటనే విద్యార్థులు కడుపు నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడ్డ విద్యార్థులు ఆపై వాంతులు విరేచనాలు చేసుకున్నారు. పరిస్థితిని గమనించిన సిబ్బంది మంగళవారం తెల్లవారు జామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో విద్యార్థులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అస్వస్థతకు గురైన సుమారు 31 మంది విద్యార్థినులకు ఆసుపత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు అయితే విద్యార్థులు రాత్రి కాలిఫ్లవర్ సాంబార్ తో భోజనం చేసినట్లు చెబుతున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు ఆపై హస్టల్ ను సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. వారి వెంట 44వ డివిజన్ కార్పొరేటర్ మెండిశ్రీలత-చంద్రశేఖర్ ఉన్నారు. వైద్యాధికారులు కూడా హాస్టల్‌ను సందర్శించారు. ఈ మేరకు పరిస్థితిని పర్యవేక్షించారు. ఫుడ్‌పాయిజన్ జరుగలేదని, అన్నం డైజేషన్ కాకనే విద్యార్థులకు ఇలా జరిగి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

2

## భోజనం విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి..

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శర్మ నగర్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్‌లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురయ్యారన్న సమాచారం తెలిసిన వెంటనే మంగళవారం ఉదయమే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేశారు. పరిస్థితిపై ఆరా తీశారు. గురుకులాలు, హాస్టళ్లల్లో విద్యార్థుల భోజనం విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, శుభ్రత, నాణ్యత విషయంలో రాజీపడొద్దని బండి సంజయ్ కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ విషయంలో రాజీపడొద్దని, విద్యార్థులకు మంచి భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు గల కారణాలు తెలుసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్యాబేజీ కూర తినడం వల్ల విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని కేంద్ర మంత్రికి కలెక్టర్ వివరించారు. అలాగే ప్రస్తుతం విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, ఏలాంటి అపాయం లేదని, వారందరూ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు కలెక్టర్. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటన వల్ల ప్రభుత్వ గురుకులాలకు ఒక మచ్చ ఏర్పడుతుందని, తద్వారా విద్యార్థులు ఇందులో చదివేందుకు జంకే పరిస్థితి వస్తుందని సూచించారు. కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా నేతలు హాస్పిటల్‌లో విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్యపరిస్థితిపై డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ ను సందర్శించారు. అక్కడ సిబ్బందితోనూ మాట్లాడారు. ఘటనకు దారితీసిన కారణాలు అడిగి తెలుసుకున్నారు.



## రైతులు, రైతు కూలీల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

4

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు వరంలాంటిందని, ఈ పథకం వారికి ధీమా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శానసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పీసీసీ పిలుపు మేరకు కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లేక్సీకి పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.అనంతరం స్విట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.



6

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయంపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థత





- కరీంనగర్ శర్మనగర్ జ్యోతిబా పూలేలో ఘటన
- ప్రభుత్వ హాస్పిటల్ లో 31 మంది విద్యార్థులు
- అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థుల అస్వస్థత అంటూ విద్యార్థి యువజన సంఘాల ఆందోళన
- పోలీసులకు విద్యార్థి సంఘాల మధ్య తోపులాట
- పోలీసు పహరా మధ విద్యార్థులకు చికిత్స
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా
- ఢిల్లీ నుంచి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్
- ఫుడ్‌పాయిజన్ కాదంటున్న అధికారులు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

కరీంనగర్ శర్మనగర్‌లోని మహత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ లో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. సోమవారం రాత్రి భోజనం చేసిన వెంటనే విద్యార్థులు కడుపు నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడ్డ విద్యార్థులు ఆపై వాంతులు విరేచనాలు చేసుకున్నారు. పరిస్థితిని గమనించిన సిబ్బంది మంగళవారం తెల్లవారు జామున సుమారు నాలుగు గంటల ప్రాంతంలో విద్యార్థులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అస్వస్థతకు గురైన సుమారు 31 మంది విద్యార్థినులకు ఆసుపత్రి వైద్యులు చికిత్స అందిస్తున్నారు అయితే విద్యార్థులు రాత్రి కాలిఫ్లవర్ సాంబార్ తో భోజనం చేసినట్లు చెబుతున్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను కరీంనగర్ అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కే మహేశ్వర్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు ఆపై హాస్టల్ ను సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. వారి వెంట 44వ డివిజన్ కార్పొరేటర్ మెండిశ్రీలత–చంద్రశేఖర్ ఉన్నారు. వైద్యాధికారులు కూడా హాస్టల్‌ను సందర్శించారు. ఈ మేరకు పరిస్థితిని పర్యవేక్షించారు. ఫుడ్‌పాయిజన్ జరుగలేదని, అన్నం డైజేషన్ కాకనే విద్యార్థులకు ఇలా జరిగి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

**భోజనం విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి..**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శర్మ నగర్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్‌లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురయ్యారన్న సమాచారం తెలిసిన వెంటనే మంగళవారం ఉదయమే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేశారు. పరిస్థితిపై ఆరా తీశారు. గురుకులాలు, హాస్టళ్లల్లో విద్యార్థుల భోజనం విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, శుభ్రత, నాణ్యత విషయంలో రాజీపడొద్దని బండి సంజయ్ కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ విషయంలో రాజీపడొద్దని, విద్యార్థులకు మంచి భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు గల కారణాలు తెలుసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. క్యాబేజీ కూర తినడం వల్ల విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని కేంద్ర మంత్రికి కలెక్టర్ వివరించారు. అలాగే ప్రస్తుతం విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, ఏలాంటి అపాయం లేదని, వారందరూ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు కలెక్టర్. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటన వల్ల ప్రభుత్వ గురుకులాలకు ఒక మచ్చ ఏర్పడుతుందని, తద్వారా విద్యార్థులు ఇందులో చదివేందుకు జంకే పరిస్థితి వస్తుందని సూచించారు. కేంద్ర మంత్రి ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా నేతలు హాస్పిటల్‌లో విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్యపరిస్థితిపై డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ ను సందర్శించారు. అక్కడ సిబ్బందితోనూ మాట్లాడారు. ఘటనకు దారితీసిన కారణాలు అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థుల పరిస్థితి బాగానే ఉంది..**

**- సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి..**

ఫుడ్‌పాయిజన్‌తో సివిల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని, ఏలాంటి ఆందోళన అవసరం లేదని సూపరింటెండెంట్ వీరారెడ్డి మంగళవారం రాత్రి వారి హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. డాక్టర్లు, సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థులకు చికిత్స అందిస్తున్నామని, వారంతా ఆరోగ్యంగా ఉన్నారని, ఆరోగ్య పరిస్థితి నిలకడనే ఉందని, తల్లిదండ్రులు ఏలాంటి భయాందోళన చెందవద్దని సూపరింటెండెంట్ పేర్కొన్నారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్? చేయాలి..**

ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా బీసీ సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెసిపెద్ది శ్రీధర్ రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో గురుకుల హాస్టల్ లో విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన సందర్భాలు ఈ రాష్ట్రంలో అనేకం ఉన్నాయన్నారు. బీసీ హాస్టల్ లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెస్ చార్జీలను పెంచినా అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. తరుచూ ఫుడ్ పాయిజన్ వల్ల ఆసుపత్రి పాలు అవడంతో పిల్లలతో పాటు తల్లిదండ్రులకు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారని మండిపడ్డారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్లతో పాటు నిర్లక్ష్యం వహించిన బీసీ సంక్షేమ హాస్టల్లో అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మూడు, నాలుగు రోజులు నిల్వ ఉన్న కూరగాయలను వండి విద్యార్థులకు అందించడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం సరుకులు పంపిస్తున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ హాస్టల్ లో, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ హాస్టల్ లో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 40శాతం పెంచిన మెస్ చార్జీలు హాస్టల్లో పాటించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటిస్వరూపాశ్యాం, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సిరి శెట్టి రాజేశ్ గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేశ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యంగౌడ్, బీఎన్ తిరుపతి విద్యార్థులను పరామర్శించారు. ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డితో మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అలాగే ఎస్ఎఫ్ఐ నాయకులు కూడా విద్యార్థులను పరామర్శించారు. బాధ్యులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.



# పది ఫలితాల్లో ప్రథమ స్థానం నిలవాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్‌: రానున్న పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రథమ స్థానం నిలిచేలా విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలని సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి బి . జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు . ఈ సందర్భంగా తరగతి గదులలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును, మధ్యాహ్నం భోజన సౌకర్యాలను ,పాఠశాల పరిసర పాఠశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు .అదేవిధంగా పాఠశాలలో జరుగుతున్న విద్యాబోధన, పాఠశాల లోని సౌకర్యాలపై, పదవతరగతి ప్రత్యేక తరగతుల నిర్వాణపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా డిఇఓ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా కృత్యధార విద్యాబోధన చేయాలని, భాష నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. రానున్న పదవతరగతి పరీక్షలకు ప్రభుత్వ పాఠశాల విద్యాబాధన చేస్తున్న



విద్యార్థులను పరీక్షలకు సిద్ధమయ్యేలా, వారికి ప్రత్యేక శిక్షణ తరగతులలో మంచి నైపుణ్యం పట్టు కలిగేలా చూసుకోవాలన్నారు.

నిత్యం విద్యార్థులు పాఠశాలకు హాజరు అయ్యేలా చూసుకోవాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మధ్యాహ్న భోజన పథకం ను మోను ప్రకారం గా పాఠశాలలో మంచి రుచికరంగా వంట విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని డీఈవో పేర్కొన్నారు.ఈ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, శోభారాణి, వెంకట హనుమాన్, సురేందర్ రెడ్డి ,శ్రీనివాస్, లక్ష్మయ్య, మధుసూదన్, ప్రకాష్, మోహన కృష్ణ ,వసుంధర రమాదేవి ,పిడి ప్రభాకర్ తో పాటు స్వర్ణలత ,సరస్వతి సి ఆర్ పి తిరుపతి ,రాంప్రసాద్ తదితరులున్నారు.

# కళాభారతికి మిద్దె రాములు పేరు పెట్టాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్‌:కరీంనగర్ జిల్లా వేములవాడ ప్రాంతంలో జన్మించి ప్రపంచవ్యాప్తంగా తన ఒగ్గు కథలు చెప్పి ఎంతోమందిచే మన్ననలు పొందిన బీసీ గౌడ కులానికి చెందిన మిద్దె రాములు పేరు పెట్టడం ద్వారా నేటి యువతరానికి ఆయన సేవలు తెలిపిన వారం అవుతామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మిద్దె రాములు కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు తిరిగి తన ఒగ్గు కథను చెప్పినటువంటి చరిత్ర ఆయనకు ఉందన్నారు. మిద్దె రాములు ఒగ్గు కథ బోనం ప్రదర్శన ఆనాటి విద్యార్థుల్లో ఒక ప్రభంజనం సృష్టించిందని ఆయన కథా ప్రభావం ఎంతలా ఉండేదంటే కథ విన్న రెండు రోజుల దాకా గ్రామాల్లోని స్త్రీలు వృద్ధులు ఆ యొక్క



కథలోనె మమేకమై కథలోని పాత్రలో వారు పడ్డ కష్టాలను గుర్తించుకునేవారు అని తెలిపారు. మిద్దె రాములు కథ వినడం కోసం పక్క గ్రామాల నుంచి వచ్చి రాత్రంతా ఉండి కథ వినివెళ్లే వారని అన్నారుద.

కథల ద్వారా ఎంతోమంది ప్రజలను చైతన్యపరిచి తన కలలు ప్రజలకు అందించిన చరిత్ర ఆయనదని, ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని,ఎన్నడూ కూడా తన కోసం ఆస్తులు సంపాదించుకోవాలని ఆలోచన లేని వ్యక్తి అని ఆయన లాంటి వ్యక్తి మనం చూడలేమని సమాజంలో ఎంతోమందికి ప్రేరణ గా ఉన్న ఉమ్మడి జిల్లా ముద్దుబిడ్డ మిద్దె రాములు పేరును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్,శ్రీధర్ బాబులు కళాభారతికి మిద్దె రాములు పేరు పెట్టేందుకు కృషి చేయాలని, ముత్యం శంకర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

# తీగల వంతెన అవినీతిపై విచారణ జరిపించాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్‌: కరీంనగర్ నగర శివారులోని తీగల వంతెన నిర్మాణంలో, రివర్ ఫ్రంట్,నగరంలోని కూడళ్ల సుందరీకరణ పనులలో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కరీంనగర్ నీ పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పి అప్పటి మంత్రి ప్రస్తుత శాసనసభ్యులు గంగుల కమలాకర్ గుజరాత్ సబర్మతి నది ఒడ్డున ఉన్న తరహాలో కరీంనగర్లో కూడా రివర్ ఫ్రంట్ ను ఏర్పాటు చేస్తున్నామని 410 కోట్లతో రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ప్రారంభించి మళ్లీ దానిని డబ్బులు చాలవని480 కోట్లకు పెంచుకొని రివర్ ఫ్రంట్ నిర్మాణాన్ని ప్రారంభించారని కానీ ఇది నత్త నడకన మధ్యలోనే పనులనునిలిపివేయడం దుర్మార్గమైన చర్యని వారు ఆరోపించారు. దీని శంకుస్థాపనకు అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి తారక




రామారావును పిలిపించి అంగు ఆర్భాటాలు చేశారు తప్ప పనిని మాత్రం పూర్తి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన పనిలో పూర్తిగా బండ, ఇసుక, మొరం పూర్తిగా మానేరు డ్యామ్ కు చెందినదేనని ఇందులో కూడా పూర్తిగా కుంభకోణం జరిగిందని దీనిపై సమగ్రమైన విచారణ జరిపితే అధికారులు రాజకీయ నేతల ప్రమేయం బయటికి వస్తుందని అన్నారు. రివర్ ఫ్రంట్ పనుల్లో పూర్తిగా నాసిరకం పనులు చేశారని నాణ్యత పనులు చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేశారని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కోట్ల రూపాయలు నీటిలో కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. దాదాపు 200 కోట్లకు పైగా ఎస్టిమేషన్ తో ప్రారంభమైన తీగల వంతెన 280 కోట్లతో నిర్మాణం చేశారని ఈ యొక్క తీగల వంతెన నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు కావస్తున్న వంతెన పైనున్న రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం జరిగిందని వంతెన పైన ఉన్న లైటింగ్ పూర్తిగా రావడం లేదని దీనికి బాధ్యులైన కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. కూడల సుందరీ కరణ పేర తెలంగాణ చౌక్ తో పాటు అనేక చోట్ల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని నీటిపాలు చేశారని మార్కెట్ నిర్మాణాల పేరుతో ఇష్టానుసారంగా దోచుకున్నారని దీనికి బాధ్యులైన నగర మేయర్,ప్రజా ప్రతినిధులను దోషులుగా ప్రజల ముందు నిల్పాలన్నారు. కోట్ల రూపాయల పనులు మధ్యలో వదిలి వేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం గత పనులపై విచారణ జరిపి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకొని పనులను వెంటనే ప్రారంభించాలని వారు కోరారు.

## పెంచిన కూలి రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్‌:గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికులకు పెంచిన కూలీరేట్లు పెంచుతూ తెచ్చిన జీవోను వెంటనే విడుదల చేయాలని, బీహార్ కూలీలతో కవ్వింపు చర్యలకు పాల్పడితే తిరుగుబాటు తప్పదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం రోజున రోజున పద్మ నగర్ లో ఆధ్వర్యంలో సివిల్ సప్లయీస్ హమాలిల 7 వ రోజు నిరవధిక సమ్మెను సృజన్ కుమార్ కార్మికులకు దండలు వేసి ప్రారంభించారు.

## ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ చేయాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్‌: కరీంనగర్ పట్టణంలో లోని శర్మ నగర్ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన జరగడాన్ని నిరసిస్తూ, ఫుడ్ పాయిజన్ ఘటన లపై సమగ్ర విచారణ జరిపించాలి అని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ , ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న ఏమాత్రం కూడా వాటిపైన విచారణ జరిపించకుండా కేవలం హంగులు, ఆర్భాటాలకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమయింది అని వారు అన్నారు. కరీంనగర్ పట్టణంలో శర్మ నగర్లోని జ్యోతిబాపూలే గురుకులాల్లో విద్యార్థులు రాత్రి భోజనంలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు హాస్పటల్లో చేరిన పరిస్థితి నెలకొంది అని దీనికి కారణమైన కాంట్రాక్టర్లను మరియు ఆర్ సి ఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## ఆరోగ్య మహిళ కార్యక్రమం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్‌: 50 వ డివిజన్ పరిధి లోని సిరి ఫంక్షన్ హాల్, గణేష్ నగర్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారి మరియు గారి , కట్ట రాంపూర్ అర్బన్ హెల్త్ సెంటర్ వారి సహకారంతో ఆరోగ్య మహిళ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలకు క్యాన్సర్ పరీక్షలు, మరియు ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళలకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆయుష్మాన్ భారత్ ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక అంజయ్య గారు , వెంకటరమణ గారు , సాయిరాజ్ గారు, ప్రణతి గారు సూపర్వైజర్ కిషోర్ గారు, పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ గూండాగిరి చేస్తోంది..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్రంలో కాంగ్రెస్ గుండాగిరి మొదలు పెట్టిందని, బిజెపి స్టేట్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాన్ని జిల్లా పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ విస్మరించిందని , కేవలం రౌడీయిజాన్ని నమ్ముకొని దాడులు చేస్తుందన్నారు. ఆ దిశలోనే బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు రాళ్ళ , కోడిగుడ్లతో దాడులు చేశారని , ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యవాదులు అందరూ ఇలాంటి దాడులను ఖండించాలన్నారు. దాడులు చేసిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, పి సిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ లు బిజెపి కార్యాలయం పై జరిగిన దాడికి సమాధానం చెప్పాలన్నారు.

## హుస్నాబాద్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలుగువారి పండుగలలో ప్రత్యేకమైన పండుగగా గుర్తింపు పొందిన సంక్రాంతి పండుగ ఉత్సవాన్ని పురస్కరించుకొని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది విద్యార్థులు వివిధ రంగులతో అలంకరించిన ముగ్గుల పోటీలలో బాలికలు మరియు ప్రత్యేకంగా బాలురు కూడా పాల్గొనడం జరిగినది భోగి మంటలు హరిదాసుల కీర్తనలు ప్రదర్శించడం జరిగినది.ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందిపాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి మాట్లాడుతూ. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సందర్భంగా జరుపుకునే మకర సంక్రాంతి పండుగ తెలుగు వారికి ఎంతో ప్రీతికరమైనదని మూడు రోజులు ఆనందోత్సాహాలతో భోగి,సంక్రాంతి,కనుమ పండుగను అత్యంత భక్తి పూర్వకంగా జరుపుకుంటారని, చలికాలం నువ్వులు బెల్లం తో తయారు చేసిన పిండి పదార్థాలను తయారు చేస్తారని అన్నారు.

## మచ్చ ప్రభాకర్ సేవలు మరువలేనివి..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వర్గీయ మచ్చ ప్రభాకర్ సేవలు మరువలేనివని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్ అన్నారు. కరీంనగర్లోని పద్మశాలి సంక్షేమ ట్రస్టు కార్యాలయంలో మచ్చ ప్రభాకర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలిలా ఐక్యత కోసం ప్రభాకర్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తిరిగి కమిటీ ఏర్పాటు చేసి వారిలో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు. రాజకీయాలకు ఆ తీతంగా అన్ని పార్టీల నాయకులతో సత్సంబంధాలను రాజకీయంగా ఎదిగేందుకు దోహపడినాడని కొనియాడారు.

# బాలల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలి




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:బాలల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపాలని, పని నుండి విముక్తి కల్పించి బడిలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ లో భాగంగా అన్ని పని ప్రదేశాలలో బాల బాలికలను గుర్తించాలని, వారికి పని నుండి విముక్తి కల్పించాలని అన్నారు. జిల్లాలోని చిన్న పరిశ్రమలు, హోటళ్ళు ఇటుక బట్టీలు, క్వారీలు తదితర ప్రదేశాల్లో శిశు సంక్షేమ, కార్మిక శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని అన్నారు. ముఖ్యంగా గృహ కార్మికులుగా పిల్లలను నియమించుకుంటున్నారని, నివాస ప్రాంతాల్లోనూ, అపార్ట్మెంట్లలోనూ తనిఖీలు చేపట్టాలని అన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీసు, కార్మిక శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో పని నుండి విముక్తి కల్పించిన పిల్లలు ప్రస్తుతం ఎటువంటి స్థితిలో ఉన్నారో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బాల కార్మికులుగా ఉన్న కొంతమంది పలు సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారిని గుర్తించి పని నుండి విముక్తి కల్పించేందుకు తగిన చర్య తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శోభారాణి మాట్లాడుతూ రేపటి తరం బాగుండాలంటే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అన్నారు. హోమ్ ఫుడ్ పనుల్లో బాలలను చేర్చుకుంటున్నారని, అధికారులు సమన్వయంతో పనిచేసి వారికి విముక్తి కల్పించాలని కోరారు. అనంతరం ఆపరేషన్ స్మైల్ కు సంబంధించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డి సి ఎల్ సామ్యూల్, సిఐ రవీందర్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డీఈఓ జనార్దన్, డిసిపిఓ పర్విన్, సిడిపిఓలు పాల్గొన్నారు.

# గురుకులం విద్యార్థినులను పరామర్శించిన సుడా చైర్మన్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మహాత్మా జ్యోతిబాపూలే గురుకులంలో అస్వస్థకు గరై ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన విద్యార్థినులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు.అస్వస్థకు గల కారణాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.కాలిఫ్లవర్ కూర తిన్నామని రాత్రి పదకొండు గంటల సమయంలో కొందరికి కడుపు నొప్పి కొందరికి వాంతులు విరేచనాలు మొదలయ్యాయని నరేందర్ రెడ్డితో విద్యార్థినులు చెప్పారు.ముప్పై మంది విద్యార్థినులు అస్వస్థకు గురయ్యారని అందులో ఇరవై మంది స్వల్పంగా మిగితా పది మంది కొంత ఎక్కువగా ఎక్కువగా అస్వస్థకు గురయ్యారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అస్వస్థకు గల కారణాలను ల్యాబ్ ద్వారా పరీక్ష చేయాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ వీరారెడ్డిని నరేందర్ రెడ్డి కోరారు.సూపరింటెండెంట్ వీరారెడ్డి మాట్లాడుతూ స్వల్పంగా అస్వస్థకు గురైన విద్యార్థినులకు మందులు ఇచ్చి పంపించామని మిగితా వారికి చికిత్స చేసి పంపిస్తామని అస్వస్థ కు గల కారణాలను విశ్లేషించి నివేదిక అందజేస్తామని తెలిపారు.సుడా చైర్మన్ వెంట తాజొద్దిన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మెరాజ్,అశ్రాఫ్,బషీర్, మామిడి సత్యనారాయణ రెడ్డి,నదీమ్,ఇమ్రాన్ ఉన్నారు.

# రైతులు, రైతు కూలీల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు వరంలాంటిందని, ఈ పథకం వారికి ధీమా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శానసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పీసీసీ పిలుపు మేరకు కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పార్టీ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.అనంతరం స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఈ కొత్త పథకం ప్రభుత్వం అమల్లోకి తెస్తున్నదన్నారు. రైతు, రైతు కూలీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా ఈ పథకాలను అమలు చేయనున్నదన్నారు. కూలీలకు ఇబ్బంది తలెత్తకుండా ఆనాడు కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేసిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఏటా రైతు బంధు కింద 10 వేలు ఇస్తే, ప్రజా ప్రభుత్వం నేడు 12 వెలు ఇవ్వనున్నదని, వ్యవసాయం చేసుకోవునే రైతులకు రైతు భరోసా ఇస్తున్నామన్నారు. కోనుగోలు కేంద్రాలలో గత ప్రభుత్వం దోపిడీ చేసిందని, గత ప్రభుత్వం హయాంలో రైతులు కోనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాసే వారని,కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, వర్తిస్తుందన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పిల్లలకు అల్ఫా- ఎఫ్ఎల్ఎన్ కోచింగ్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఉత్తరప్రదేశ్ కు చెందిన దేవీ సంస్థాన్ ఎన్జీవో ద్వారా కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఎనిమిది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులకు "ఆల్ఫా" శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించి శిక్షణ ప్రణాళికపై ఎన్జీవో ఆర్గనైజర్ సునీతగాంధీ, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావుతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గంగాధర మండలంలో 8 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కనీస భాషా, గణిత సామర్థ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకు దేవి సంస్థాన్ సంస్థ ముందుకు వచ్చిందని, 45 రోజుల పాటు కోచింగ్ సహా స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తారని తెలిపారు. గణితం, తెలుగు, ఇంగ్లీష్ లో విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి, శిక్షణ ఇచ్చిన తరువాత ఆఖరి పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ఎన్నో ఉపయోగాలు, అవకాశాలు ఉంటాయని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండి ఈ శిక్షణ పొందడం వల్ల ఉన్నత విద్య అభ్యసించేనాటికి




వారికి చక్కటి జ్ఞానం, భావవ్యక్తీకరణ, అవగాహన పెంపొందుతాయని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, గంగాధర ఎంఈఓ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# ఆస్పత్రులలో సదుపాయాల కల్పనపై దృష్టి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రజావైద్యానికి, ఆస్పత్రులలో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. నియోజకవర్గ కేంద్రమైన మానకొండూర్‌లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి అవసరమైన భూమి కోసం ఆయన మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, మండల తహసీల్దార్ రాజేశ్వర్, డీసీహెచ్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులతో కలిసి స్థల పరిశీలన చేశారు. వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే నియోజకవర్గ కేంద్రంతోపాటు వివిధ మండలాల్లో పడకల ఆస్పత్రుల ఏర్పాటు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదన్నారు. మానకొండూర్ లో 50 పడకల ఆస్పత్రికి ప్రస్తుతం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే ఉన్న స్థలం అనువుగా ఉందని, మార్కెట్ యార్డ్ కు చెందిన కొంత స్థలాన్ని తీసుకుంటే సరిపోతుందని, ఈ దిశగా తనవంత కృషి చేస్తానని



ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, తాళ్లపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ఎండీ ఇర్ఫాన్,రామిడి తిరుపతి, శ్రీనివాస్, కొత్తకొండ శంకర్, కోంద్ర సురేశ్, తాళ్లపల్లి నరేశ్, మీస సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పీవీని పోలిన బహుభాషావేత్త నలిమెల



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భారత రత్న మాజీ ప్రధాని పీ వి నరసింహ రావ్ ను పోలిన బహుభాషావేత్త డాక్టర్ నలిమెల భాస్కర్ అని పీ వి నరసింహ రావ్ తనయుడు ప్రభాకర్ రావ్ అన్నారు. పీ వీ నరసింహ రావ్ మెమోరియల్ ఫౌండేషన్ వారి పీ వి ఎన్నార్ స్మారక పుర్కార ప్రదాన సభ మంగళ వారం హైదారాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా కాళోజీకి ప్రకటించిన పురస్కారాన్ని సాహితీ వేత్త నలిమెల భాస్కర్ అందుకున్నారు. ఈ సందర్భంగా నలమెల దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంలో పీ వీ నరసింహ రావు, కాళోజీ నారాయణరావు ల విశిష్టతలను వక్తలు కొనియాడారు. రోమంచితమైన సాహిత్యాన్ని అనువాదం చేస్తున్న బహుభాషా వేత్త నలిమెల భాస్కర్ అని ప్రముఖ సంపాదకులు విజయ్ బాబు అన్నారు. పివిఎన్ఆర్ సంస్మరణ పురస్కార జ్ఞాపకను వరంగల్ కు చెందిన కాళోజి ఫౌండేషన్ ప్రతినిధులు వి ఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాసరావు లకు నిర్వాహకులు అందచేసారు.

ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు టి సుబ్బరామిరెడ్డి, రామచంద్రరావు తదితరులు మాట్లాడారు. సభలో కరీంనగర్ కు చెందిన అన్నవరం దేవేందర్, నగునూర్ శేఖర్, పొన్నం రవి చంద్ర, గజోజు నాగభూషణం, భూర్ల వెంకటేశ్వర్లు, వేముల సత్యనారాయణ, నంది శ్రీనివాస్, కొత్త అనిల్ కుమార్, పీ ఎస్ రవీంద్ర, సి. వి. కుమార్, దామరకుంట శంకరయ్య, విలాసాగరం రవీందర్, పెనుగొండ బసవేశ్వర్, మాడిశెట్టి గోపాల్, కూకట్ల తిరుపతి, కందుకూరి అంజయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# కొడిమ్యాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత కొడిమ్యాల గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.. మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.. మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులను పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.. పూడూరు చౌరస్తాలో ఛత్రపతి శివాజీ,వివేకానంద విగ్రహాలకు పూలమాలవేసి బైక్ ర్యాలీ నిర్వహించారు... పూడూరు నుండి కొడిమ్యాల వరకు దారి పొడుగునా జననిరాజనాలు పలికారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగము నుండి రాజకీయ రంగంలోకి అడుగుపెడుతున్న తనకు కొడిమ్యాల వాసులు మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. తన స్వగ్రామమైన కొడిమ్యాల మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని.. కొడిమ్యాల లో ఒక యూనివర్సిటీతో పాటు ...చిలుక వాగు పునరుద్ధరణతో పాటు.. నిరుద్యోగ యువత కోసం ఇండస్ట్రీని నెలకొల్పుతానని..తన స్వగ్రామంలో పార్టీలకతీతంగా రావడం సంతోషంగా ఉందని అన్నారు... నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో గత 120 రోజులుగా మారుమూల ప్రాంతాల్లో పర్యటించారని.. ఎక్కడికి వెళ్లినా తమ విద్యాసంస్థలలో చదివిన పూర్వ విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు.. మేము ప్రయోజకులయ్యామని.. మాకు సేవ చేసుకునే



అవకాశం వచ్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేము సైతం మీకు అండగా ఉంటామని అంటున్నారని.. తన గెలుపులో కొడుమ్యాల వాసులు భారీ మెజార్టీ తేవాలని ఆకాంక్షించారు... ఈ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున కుల సంఘాలు యువజన సంఘాలు వివిఎన్ఆర్ బాల్యమిత్రులు పాల్గొన్నారు..

## మల్టీపర్పస్ స్కూల్ పార్కులో ప్రవేశ రుసుం మాఫీ చేయాలి..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:కరీంనగర్?లోని జ్యోతిరావు పూలే మల్టీపర్పస్ స్కూల్ పార్కులో ప్రవేశ రుసుం మాఫీ చేయాలని, 44 పార్కులను ఆధునీకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి కరీంనగర్ హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ మంగళవారం వినతిపత్రం అందించారు. కుటుంబాలకు ముఖ్య వినోద ప్రదేశాలుగా, ప్రజల శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు పార్కులు ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. కానీ వీటికి కూడా ప్రవేశ రుసుం విధించడం వల్ల ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రజలకు భారంగా మారిందని, కొత్తగా నిర్మించిన మల్టీపర్పస్ స్కూల్ పార్కులలో ప్రవేశ రుసుం విధానాన్ని పరిశీలించాలని ఈ దిశగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అలాగే కరీంనగర్లో 44 మున్సిపల్ పార్కులు పేపర్ పై ఉన్నాయని కానీ వీటిలో పట్టణ ప్రజలకు మాత్రం కొన్నే కనిపిస్తున్నాయని, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆ పార్కులను కూడా సుందరీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆధునీకరించి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్?ను ధనపురి సాగర్? కోరారు.

## గురుకుల విద్యార్థులను పరామర్శించిన బిజెపి శ్రేణులు...



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:కరీంనగర్ పట్టణం శర్మానగర్లోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలోని 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృశ్య మంగళవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులు ఆసుపత్రికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని, ఫుడ్ పాయిజన్ గల కారణాలను వైద్యులనుఅడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాలతో వితాలతోచెలగాటమాడుతుందని అనునిత్యం రాష్ట్రంలోని ఎక్కడో ఒకచోట ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం తగిన నివారణ చర్యలు చేపట్టడం లేదని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, వంగల పవన్, కటకం లోకేష్,నాగసముద్రం ప్రవీణ్,శివారెడ్డి, పాదం శివరాజు, కరండ్ల రతన్ ,మునిగంటి కుమార్,సంతోష్ సీనియర్ నాయకులు ఓదెలు, నాంపల్లి శ్రీనివాస్, చడా ఆనంద్, మాసం గణేష్, పొన్నం మొండన్న , బండారు గాయత్రి,సత్యనారాయణ, కేంచ శేఖర్, ఉప్పరపెల్లి శ్రీనివాస్, శ్రీరాముల శ్రీకాంత్, ఈస్సాపెల్లి మహేష్, అనిల్, అశోక్, భారత్, వినయ్, పాల్గొన్నారు..

# పీవీ పుట్టిన గడ్డపై 'నవోదయ' విద్యాలయం



- సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయం మంజూరు చేయండి
- కరీంనగర్లో టెక్నికల్ యూనివర్సిటీని స్థాపించండి
- కేంద్ర విద్యాశాఖ మంత్రికి బండి సంజయ్ వినతి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నర్సింహారావు జన్మించిన 'వంగర'లో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. దీంతోపాటు సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణలో కొత్తగా 18 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. అయితే అందులో సిద్దిపేట జిల్లా అంశం ప్రస్తావన లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని బండి సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన బండి సంజయ్ సిద్దిపేటలోని హుస్నాబాద్ నియోజకవర్గం వంగరలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కు విజప్తి చేశారు. దీంతోపాటు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, అందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలోనూ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ప్రధానమంత్రి శ్రీ స్కీమ్ కింద స్థాపించాలని అభ్యర్థించారు. ఈ స్కీం కింద ఎంపికైన ప్రతి పాఠశాలకు రూ.40 లక్షల చొప్పున నిధులు మంజూరవుతాయని, తద్వారా ఆయా పాఠశాలలను సమగ్రాభివృద్ధి చేసే అవకాశం ఏర్పడనుందని వివరించారు. అట్లాగే కరీంనగర్ జిల్లాలో టెక్నికల్ యూనివర్సిటీ స్థాపించాలని కోరుతూ బండి సంజయ్ కేంద్ర మంత్రికి మరో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ యూనివర్సిటీ అవసరాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన పార్లమెంట్ నియోజకవర్గంలో నైపుణ్య అభివృద్ధి, టెక్నికల్ విద్యను ప్రోత్సహించడానికి యూనివర్సిటీ కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అధునాతన విద్యాసంస్థల కొరతను తీర్చడం ద్వారా యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రాంతీయ అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ ప్రాజెక్ట్ అత్యవసరమని పేర్కొన్నారు. బండి సంజయ్ వినతి పట్ల సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ దాడిని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. మంగళవారం రోజున కరీంనగర్లోని కోర్టు చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాడిపై సమాధానం చెప్పకపోతే రౌడీయిజాన్ని, దౌర్జన్యాలను వారే పెంచి పోషిస్తున్నట్లేనన్నారు. దాడుల సంస్కృతి సమంజసం కాదని, చట్ట వ్యతిరేక పనులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం మూర?త్వం చర్య అన్నారు.ఎవరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రజాస్వామ్య బద్ధంగా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని ,అవసరమైతే చట్టపరంగా కూడా శిక్షించవచ్చు కానీ రాష్ట్రంలో అధికారం చేతిలో ఉందని చట్టాన్ని చేతిలోకితీసుకొనిభయభ్రాంతులకు గురి చేస్తూ కార్యాలయాల పైన దాడులకు తెగబడడాన్ని దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు.. కార్యాలయం పైన దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోబోదు..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోబోదని కేంద్ర బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్? హెచ్చరించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే?% గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని మండిపడ్డారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాల నుకుంటోందా? పిల్లలు, వృద్దులకు రాళ్లు తగిలితే పరిస్థితి ఏ విధంగా ఉండేదో తెలియదా అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా భావించొద్దని, తప్పుడు వ్యాఖ్యలు ఎవరు చేసినా ఖండించాల్సిందే సూచించారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందేనని, అంతేగాని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భయపెట్టాలని చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. తక్షణమే దాడికి పాల్పడ్డ కార్యకర్తలను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.